# పోటీ పరీక్షల ప్రత్యేకం(పాలిటీ)

1. భారత రాజ్యాంగంలో 12వ షెడ్యూల్‌లో చేర్చిన మొత్తం అంశాలు ?

ఎ. 29 బి. 18 సి. 19 డి. 28

2. లౌకిక వాదం అనే పదాన్ని రాజ్యాంగానికి ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు ?

ఎ. 44 బి. 40 సి. 38 డి. 42

3. నిర్దేశిక నియమాలను ఏ రాజ్యాంగం నుంచి తీసుకున్నారు ?

ఎ. అమెరికా బి. బ్రిటన్

సి. ఐర్లాండ్ డి. సోవియట్ యూనియన్

4. ఏ నిబంధన ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు ఉమ్మడి బాధ్యత వహిస్తుంది ?

ఎ. 85 బి. 75 సి. 164 డి. 108

5. 1. బాహ్య అత్యవసర పరిస్థితి విధించినప్పుడు 19 ప్రకరణలోని స్వేచ్ఛలు రద్దవుతాయి ?

2. అంతరంగిక అత్యవసర పరిస్థితి విధించినప్పుడు 19వ ప్రకరణలోని స్వేచ్ఛలు రద్దుకావు. ఏది సరైనది

?

ఎ. 1 మాత్రమే బి. 2 మాత్రమే

సి. 1 మరియు 2 డి. ఏదీకాదు

**6. మన రాష్ట్రంలో మూడు అంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ ప్రారంభించిన ముఖ్యమంత్రి ?**

ఎ. దామోదరం సంజీవయ్య బి. నీలం సంజీవరెడ్డి

సి. కె.బ్రహ్మనందరెడ్డి డి. పి.వి.నరసింహారావు

**7. ప్రాథమిక హక్కుల పరిరక్షణకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేస్తుందని తెలిపే నిబంధన ఏది ?**

ఎ. 36 బి. 22 సి. 32 డి. 39

**8. రాజ్యాంగంలో డిప్యూటీ ప్రధానమంత్రిని తెలియజేయు నిబంధన ఏది ?**

ఎ. 16 బి. 74(1)

సి. 75(1) డి. ఏదీకాదు

**9. ఏ నిబంధన ప్రకారం సేవల పన్నును ప్రవేశపెట్టారు ?**

ఎ. 270 బి. 268 సి. 268 ఎ డి. 268 బి

**10. ఈ కిందివాటిలో గ్రామీణ -పట్టణ సంబందాలపై**

వేసిన కమిటీ ఏది ?

ఎ. నారాయణ కమిటీ బి. షా కమిటీ

సి. ఎ.పి.జైన్ కమిటీ డి. శ్రీకృష్ణ కమిటీ

11. ఎస్.సి, ఎస్‌టి, స్థానాలు 2020 వరకూ ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పొడిగించారు ?

ఎ. 94 బి. 87 సి. 95 డి. 96

12. స్పీకర్ ఎన్నిక తేదీని ఎవరు నిర్ణయిస్తారు ?

ఎ. ఎన్నికల సంఘం బి. రాష్ట్రపతి

సి. లోక్‌సభ కార్యదర్శి డి. పార్లమెంటు

13. ఆంధ్రప్రదేశ్‌లో మండల పరిషత్‌లు ఎప్పుడు ఏర్పాటు చేశారు ?

ఎ. 1985 బి. 1986 సి. 1994 డి. ఏదీకాదు

14. రాష్ట్రపతి ఆర్డినెన్స్‌ని జారీచేసే అధికరణ ?

ఎ. 123 బి. 213 సి. 152 డి. 132

15. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు ?

ఎ. 1950 జనవరి 26 బి. 1950 జనవరి 27

సి. 1950 జనవరి 28 డి. 1950 జనవరి 30

16. జాతీయ విస్తరణ సేవా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు ?

ఎ. 1952 బి. 1953 సి. 1954 డి. 1955

17. ఒకబిల్లు ద్రవ్య బిల్లుగా ధృవీకరించేది ఎవరు ?

ఎ. స్పీకర్ బి. రాష్ట్రపతి

సి. ఆర్థికమంత్రి డి. ప్రధానమంత్రి

18. రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్ పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం గురించి తెలుపుతుంది ?

ఎ. 2 బి. 5 సి. 8 డి. 10

19. గ్రామ స్వరాజ్యం కోసం స్థానిక ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని తెలిపే భాగం ?

ఎ. 1 బి. 2 సి. 3 డి. 4

20. భారత రాజ్యాంగంలోని మూడో భాగంలో పేర్కొన్న లౌకిక లక్షణాలను ఏ నిబంధనలు తెలియజేస్తున్నాయి ?

ఎ. 8-11 నిబంధనలు బి. 25-28 నిబంధనలు

సి. 31-35 నిబంధనలు డి. 14-18 నిబంధనలు

21. భారతదేశంలో ఇప్పటివరకూ ఎన్నిరకాల

అత్యవసర

పరిస్థితులు విధించారు ?

ఎ. 3 బి. 4 సి. 2 డి. ఏదీకాదు

22. బాల కార్మిక నిషేధ చట్టం ఎప్పుడు

చేయబడింది ?

ఎ. 1978 బి. 1981 సి. 1988 డి. 1990

23.1. లోక్‌సభలో విశ్వాసం కోల్పోయిన

మంత్రిమండలి కోరిక మేరకు రాష్ట్రపతి లోక్‌సభను

రద్దు చేయవచ్చు. 2. లోక్‌సభలో విశ్వాసం

కోల్పోయిన మంత్రిమండలి కోరిక ప్రకారం రాష్ట్రపతి

లోక్‌సభను రద్దు చేయకపోవచ్చు. ఏది సరైనది ?

ఎ. 1 మాత్రమే బి. 2 మాత్రమే

సి. 1 మరియు 2 డి. ఏదీకాదు

24. పంచాయితీరాజ్ సంస్థల గురించి

రాజ్యాంగంలోని ఎన్నో భాగంలో పేర్కొని ఉంది ?

ఎ. 9వ భాగం బి. 9వ భాగం

సి. 10వ భాగం డి. 11వ భాగం

25. భారత్‌లో మొదటి మున్సిపల్ కార్పొరేషన్ ?

ఎ. కోల్‌కతా బి. చెన్నైయి సి. ముంబయి డి. ఢిల్లీ

**26. ''డబుల్ జియోపార్డీ' అనగా 1. ఒక వ్యక్తిని ఒక నేరానికి రెండుసార్లు శిక్షించకూడదు. 2. ఒక వ్యక్తిని ఒక నేరానికి ఒక సారి కంటే ఎక్కువ సార్లు శిక్షించకూడదు. ఏది సరైనది ?**

ఎ. 1 మాత్రమే బి. 2 మాత్రమే

సి. 1 మరియు 2 డి. ఏదీకాదు

**27. టిఎడిఎ చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు ? ఎప్పుడు రద్దు చేశారు ?**

ఎ. 1980, 1995 బి. 1986, 1995

సి. 2002, 2004

డి. 1950, 1995

**28. 1. సెర్షియోరరి, జ్యూడీషియల్, క్వాసీ జ్యూడీషియల్ అథారిటీలకు మాత్రమే వర్తింపచేస్తారు. 2. ప్రాథమిక హక్కులకు భంగం కలిగించిన పరిపాలనా అధికారులకు కూడా వర్తింపచేస్తారు. ఏది సరైనది ?**

ఎ. 1 మాత్రమే బి. 2 మాత్రమే

సి. 1 మరియు 2 డి. ఏదీకాదు

**29. రాష్ట్రపతి పాలన మొట్టమొదటిసారిగా ఏ సంవత్సరంలో విధించారు ?**

ఎ. 1950 బి. 1951

సి. 1964 డి. 1957

**30. ఆర్థిక అత్యవసర పరిస్థితి తొలగించాలంటే .1. రాష్ట్రపతి ఏ క్షణంలో అయినా తొలగించవచ్చు. పార్లమెంట్ అనుమతి అవసరం. 2. రాష్ట్రపతి ఏ క్షణంలోనైనా తొలగించవచ్చు. ఐతే పార్లమెంట్ అనుమతి అవసరం లేదు. ఏది సరైనది ?**

ఎ. 1 మాత్రమే బి. 2 మాత్రమే

సి. 1 మరియు 2 డి. ఏదీకాదు

**31. అత్యవసర పరిస్థితులు అమలులో ఉన్నప్పుడు 19వ ప్రకరణలో ఉన్న హక్కులు రద్దును తెలియజేయు నిబంధన ?**

ఎ. 359 బి. 358 సి. 357 డి. 354

**32. ఈ కింది రాష్ట్రపతులను వారి పదవీకాలాల ఆధారంగా వరుస క్రమంలో అమర్చండి ?**

1. ఆర్.వెంకట్రామన్ 2. కె.ఆర్.నారాయణన్
3. వి.వి.గిరి 4. జాకీర్ హుస్సేన్
ఎ. 4,3,2,1 బి. 4,1,3,2
సి. 4,2,3,1 డి. 1,4,2,3

**33. తాత్కాలిక రాష్ట్రపతిచే ఎవరు ప్రమాణస్వీకారం చేయిస్తారు ?**

ఎ. రాష్ట్రపతి బి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి. స్పీకర్ డి. ప్రమాణ స్వీకారం చేయించరు

**34. గ్రామ పంచాయలో స్థాయి సంఘాల సంఖ్య ?**

ఎ. 3 బి. 6 సి. 7 డి. ఏదీకాదు

**35. ఈ కింది వాటిలో ఏ తీర్మానాన్ని అసాధారణ తీర్మానం అంటారు ?**

ఎ. సావధాన తీర్మానం బి. వాయిదా తీర్మానం
సి. ముగింపు తీర్మానం డి. ఏదీకాదు

**36. రాష్ట్రపబ్లిక్ సర్వీస్ సభ్యుల పదవీ విరమణ వయస్సు ?**

ఎ. 62 సంవత్సరాలు బి. 65 సంవత్సరాలు
సి. 60 సంవత్సరాలు డి. 63 సంవత్సరాలు

**37. కిందివాటిని వరుస క్రమంలో అమర్చండి .**

1. ఎస్.కె.పి.సాల్వే 2. వై.బి.చవాన్

3. సి.రంగరాజన్ 4. బ్రహ్మానందరెడ్డి

ఎ. 4,2,1,3 బి. 3,4,2,1 సి. 1,2,3,4 డి. 4,1,3,2

**38. కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై పూంచీ కమిషన్ ఎప్పుడు ఏర్పాటు చేయబడింది?**

ఎ. 2006 బి. 2008 సి. 2007 డి. 2000

**39. రాష్ట్రాలలో మంత్రుల సంఖ్య ముఖ్యమంత్రి కాకుండా ఎంతకు తగ్గరాదు ?**

ఎ. 12 బి. 11 సి. 15 డి. ఏదీకాదు

**40. ఉమ్మడి సమావేశాలకు లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ లేనప్పుడు ఎవరు అధ్యక్షత వహిస్తారు ?**

ఎ. రాష్ట్రపతిచే సూచించిన వ్యక్తి

బి. ప్యానల్ స్పీకర్

సి. రాజ్యసభ డిప్యూటీ స్పీకర్

డి. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి

**41. రాష్ట్ర విధాన పరిషత్ ద్రవ్యబిల్లును ఎంతకాలంలోగా ఆమోదించాలి ?**

ఎ. నెల రోజులు బి. 14 రోజులు

సి. 16 రోజులు డి. 18 రోజులు

**42. రాష్ట్రాలలో ఓట్ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను తెలియజేయు నిబంధన ?**

ఎ. 204 బి. 206 సి. 205 డి. 202

**43.హైకోర్టు ఏర్పాటును తెలియజేయు నిబంధన ?**

ఎ. 214 బి. 216 సి. 219 డి. 223

**44. జిల్లా అభివృద్ధికి కమిషన్ పదవిని సృష్టించాలని సూచించిన కమిటీ ?**

ఎ. సి.హెచ్.హనుమంతరావు బి. జి.వి.కె.రావు కమిటీ

సి. సింఘ్వి కమిటీ డి. ఏదీకాదు

**45. షెడ్యూల్డ్, ఆదివాసీ ప్రాంతాల పరిపాలన గురించి తెలియజేసే నిబంధన ?**

ఎ. 243 బి. 244 సి. 339 డి. 338

**46. ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థను స్థాపించిన**

రెండో జిల్లా ?

ఎ. మహబూబ్‌నగర్ బి. గుంటూరు

సి. శ్రీకాకుళం డి. విజయనగరం

**47. ఈ కింది రాష్ట్రాలను లోక్‌సభ సీట్ల ఆధారంగా వరుస క్రమంలో అమర్చండి.**

ఎ. చత్తీస్‌ఘడ్ బి. హర్యానా

సి. జార్ఖండ్ డి. ఉత్తరాఖండ్

ఎ. 3,1,2,4 బి. 1,2,34

సి. 2,1,3,4 డి. 3,4,2,1

**48. గవర్నర్ నియామకాన్ని తెలియజేసే నిబంధన ఏది?**

ఎ. 154 బి. 155

సి. 157 డి. 159

**49. ఈ కింది వారిని వరుస క్రమంలో అమర్చండి.**

ఎ. మనోహర్ జోషి బి. సోమనాథ్ చటర్జీ

సి. జి.ఎం.సి.బాలయోగి డి. పి.ఎ.సంగ్మా

ఎ.4,3,1,2 బి. 1,2,3,4

సి. 2,1,3,4 డి. 3,4,2,1

**50. తమిళనాడు ప్రభుత్వం కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై నియమించిన కమిటీ ?**

ఎ. సర్కారియా కమిషన్ బి. రాజమన్నార్ కమిటీ

సి. కృష్ణ కమిషన్ డి. షా కమిటీ

**సమాధానాలు :** 1.బి, 2.డి, 3.సి, 4.బి, 5.సి, 6.బి, 7.సి, 8.డి, 9.సి, 10.సి, 11.సి, 12.బి, 13.బి, 14.ఎ, 15.సి, 16.బి, 17.ఎ, 18.డి, 19.డి, 20.బి, 21.బి, 22.సి, 23.డి, 24.ఎ, 25.బి, 26.సి, 27.బి, 28.సి, 29.బి, 30.బి, 31.బి, 32.ఎ, 33.బి, 34.డి, 35.బి, 36.ఎ, 37.ఎ, 38.సి, 39.బి, 40.సి. 41.బి, 42.బి, 43.ఎ, 44.బి, 45.బి, 46.సి, 47.ఎ, 48.బి, 49.ఎ, 50.బి,